# CUET UG 2026 Telugu Question Paper 15 May Shift 1

NATIONAL TESTING AGENCY
Excellence in Assessment

## General Instructions

(i) This question paper contains 50 questions. All questions are compulsory.
(ii) It comprises 50 single-correct multiple-choice questions.
(iii) These questions follow the CUET (UG) examination pattern.
(iv) Each correct answer is awarded +5 marks, with -1 for an incorrect answer.
(v) The time allotted for this paper is 60 minutes.
(vi) Attempt every question; detailed solutions are provided in the companion solutions booklet.

**1.** అర్థము అనే పదానికి నానార్థాలు
A. ధనము
B. ప్రయోజనము
C. కారణము
D. పదము
దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A, B మరియు C మాత్రమే
(B) A, B మరియు D మాత్రమే
(C) A, C మరియు D
(D) B, C మరియు D మాత్రమే

**2.** కింది పదాలను అర్థవంతమైన వాక్యంగా రాయండి.
A. సంపెంగనూనె
B. లేదు కానీ
C. మింగ మెతుకు
D. మీసాలకు
దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) C, B, D, A

(B) B, A, C, D

(C) D, C, B, A

(D) D, B, C, A

---

**3.** ఉపమాన, ఉపమేయాలకు అభేదం చెప్పడం ఏ అలంకారం

(A) ఉపమ

(B) రూపక

(C) ఉత్ప్రేక్ష

(D) దృష్టాంత

---

**4.** కింది పదాలను అర్థవంతమైన వాక్యంగా రాయండి.
A. శిల్పనైపుణ్యానికి
B. గుడి
C. రామప్ప
D. మంచి నిదర్శనం
దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) D, A, B, C

(B) D, B, A, C

(C) C, A, D, B

(D) C, B, A, D

**5.** జాబితా-Iతో జాబితా-IIని సరిపోల్చండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| A. తిక్కన | I. మనుచరిత్ర |
| B. పెద్దన | II. బసవపురాణం |
| C. శ్రీనాథుడు | III. మహాభారతం |
| D. పాల్కురికి సోమనాథుడు | IV. శృంగార నైషధం |

దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A-I, B-III, C-II, D-IV

(B) A-II, B-III, C-I, D-IV

(C) A-III, B-I, C-IV, D-II

(D) A-II, B-I, C-IV, D-III

**6.** కింది పదాలను అర్థవంతమైన వాక్యంగా రాయండి.

A. మహావృక్షం

B. లేని కాడ

C. ఏ చెట్టు

D. వెంపలిచెట్టు

దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) C, B, D, A

(B) D, C, A, B

(C) A, B, D, C

(D) C, A, D, B

**7.** కింది పదాలను అర్థవంతమైన వాక్యంగా రాయండి.
A. మరియు చిత్రకారుడు
B. పేరు గాంచిన
C. రవివర్మ
D. గొప్పకవి
దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A, B, C, D

(B) A, C, B, D

(C) B, A, D, C

(D) C, B, D, A

**8.** కింది పదాలను అర్థవంతమైన వాక్యంగా రాయండి.
A. వైరస్
B. అట్టుడికించింది
C. కరోనా
D. దేశాన్ని
దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) C, A, D, B

(B) A, C, B, D

(C) B, A, D, C

(D) C, B, D, A

**9.** గుఱ్ఱము అనే పదానికి పర్యాయపదాలు

A. అశ్వము

B. మృగము

C. హయము

D. తురగము

దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A, B మరియు D మాత్రమే

(B) A, C మరియు D మాత్రమే

(C) B, C మరియు D మాత్రమే

(D) B, C మరియు A మాత్రమే

**10.** జాబితా-Iతో జాబితా-IIని సరిపోల్చండి

| జాబితా-I | జాబితా-II | |
|---|---|---|
| A. ట, ఠ, డ, ఢ | I. | ఙ |
| B. క, ఖ, గ, ఘ | II. | ణ |
| C. త, థ, ద, ధ | III. | ఞ |
| D. చ, ఛ, జ, ఝ | IV. | న |

దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A-I, B-III, C-IV, D-II

(B) A-IV, B-II, C-III, D-I

(C) A-II, B-I, C-IV, D-III

(D) A-III, B-I, C-II, D-IV

**11.** పోతన జన్మస్థలం ఏది

(A) బమ్మెర

(B) రాజమహేంద్రవరం

(C) వరంగల్లు

(D) పాలమూరు

**12.** జాబితా-Iతో జాబితా-IIని సరిపోల్చండి

| **జాబితా-I** | **జాబితా-II** |
|---|---|
| A. సవర్ణదీర్ఘసంధి | I. అత్యల్పం |
| B. యణాదేశసంధి | II. రామాలయం |
| C. గుణసంధి | III. మహైశ్వర్యం |
| D. వృద్ధిసంధి | IV. మహేశ్వరుడు |

దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A-II, B-I, C-IV, D-III

(B) A-I, B-II, C-III, D-IV

(C) A-I, B-II, C-IV, D-III

(D) A-I, B-III, C-II, D-IV

**13.** నా తెలంగాణ కోటి రత్నాల వీణ అన్నదెవరు?

(A) సినారె

(B) వట్టికోట

(C) కాళోజీ

(D) దాశరథి

**14.** జాబితా-Iతో జాబితా-IIని సరిపోల్చండి

| **జాబితా-I సంధి** | **జాబితా-II పదం** |
|---|---|
| A. సవర్ణదీర్ఘసంధి | I. మధూహ |
| B. గుణసంధి | II. మధురోహ |
| C. వృద్ధిసంధి | III. గుణౌన్నత్యం |
| D. జశ్త్వసంధి | IV. సదాచారము |

దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A-I, B-II, C-III, D-IV

(B) A-III, B-II, C-I, D-IV

(C) A-IV, B-II, C-I, D-III

(D) A-III, B-II, C-IV, D-I

**15.** సప్తమీ విభక్తిలో వచ్చే ప్రత్యయాలు

(A) డు, ము,వు

(B) కి, యొక్క

(C) అందు, న

(D) ని, ను

**16.** జాబితా-Iతో జాబితా-IIని సరిపోల్చండి

| **జాబితా-I సంధి** | **జాబితా-II పదం** |
|---|---|
| A. అత్వసంధి | I. ఏలితివిపుడు |
| B. ఇత్వసంధి | II. పేదరాలు |
| C. రుగాగమసంధి | III. ఆహాహా |
| D. ఆమ్రేడితసంధి | IV. సోమయ్య |

దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A-IV, B-I, C-II, D-III

(B) A-I, B-II, C-III, D-IV

(C) A-II, B-I, C-IV, D-III

(D) A-IV, B-III, C-II, D-I

**17.** జయజయహే తెలంగాణ జననీ జయకేతనం గీత రచయిత ఎవరు ?

(A) గద్దర్

(B) అందెశ్రీ

(C) గూడ అంజయ్య

(D) గోరేటి ఎంకన్న

**18.** కింది వానిలో భోజనానికి పర్యాయపదాలు
A. అన్నము
B. దుగ్ధము
C. బోనము
D. పయస్సు
దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A & B మాత్రమే

(B) A & C మాత్రమే

(C) A & D మాత్రమే

(D) B & C మాత్రమే

**19.** మిత్రుడు అనే పదానికి నానార్థాలు

(A) స్నేహితుడు, రాజు

(B) స్నేహితుడు, చంద్రుడు

(C) స్నేహితుడు, సూర్యుడు

(D) స్నేహితుడు, గురువు

**20.** కింది వానిలో గురువు పదానికి నానార్థాలు -
A. ఉపాధ్యాయుడు
B. ప్రభువు
C. గొప్పవాడు
D. దేవుడు
దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A & C మాత్రమే

(B) A & D మాత్రమే

(C) B & C మాత్రమే

(D) B & D మాత్రమే

**21.** కింది పదాలను అర్థవంతమైన వాక్యంగా రాయండి.
A. ఎలుకను
B. తవ్వి
C. కొండను
D. పట్టినట్టు
దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A, B, C, D

(B) C, A, B, D

(C) B, A, D, C

(D) C, B, A, D

**22.** జాషువా రచించిన కావ్యం

(A) మేఘమాల

(B) గబ్బిలం

(C) విశ్వంభర

(D) రసరేఖలు

**23.** కింది పదాలను అర్థవంతమైన వాక్యంగా రాయండి.
A. పిల్ల
B. ముద్దు
C. కాకికి
D. కాకి
దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A, C, B, D

(B) D, C, B, A

(C) B, C, D, A

(D) D, A, C, B

**24.** విష్ణుమూర్తి అవతారాలు ఎన్ని

(A) 7

(B) 10

(C) 4

(D) 2

**25.** కింది వానిలో రాజు పదానికి నానార్థాలు ఏవి?
A. చంద్రుడు
B. ప్రభువు
C. క్షత్రియుడు
D. కవి
దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A & D మాత్రమే

(B) B & D మాత్రమే

(C) A, B, C మాత్రమే

(D) C & D మాత్రమే

**26.** జాబితా-Iతో జాబితా-IIని సరిపోల్చండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| A. పురాణం | I. మహాభారతం |
| B. ఇతిహాసం | II. కాశీఖండం |
| C. కావ్యం | III. మహాభాగవతం |
| D. ప్రబంధం | IV. పారిజాతాపహరణం |

దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A-III, B-IV, C-II, D-I

(B) A-III, B-II, C-I, D-IV

(C) A-I, B-III, C-IV, D-II

(D) A-III, B-I, C-II, D-IV

**27.** కింది పదాలను అర్థవంతమైన వాక్యంగా రాయండి.
A. రెండు
B. ఇమడవు
C. కత్తులు
D. ఒక ఒరలో
దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A, D, B, C

(B) A, C, D, B

(C) B, C, D, A

(D) A, B, D, C

**28.** కింది పదాలను అర్థవంతమైన వాక్యంగా రాయండి.
A. మీద పడ్డట్టు
B. ఉరుము
C. మంగలం
D. ఉరిమి
దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) C, D, B, A

(B) A, C, D, B

(C) B, D, C, A

(D) C, B, D, A

**29.** దాశరథి రాసిన గ్రంథాలు
A. మహాప్రస్థానం
B. మహాభారతం
C. అగ్నిధార
D. రుద్రవీణ
దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A & B మాత్రమే.

(B) C & D మాత్రమే.

(C) A & D మాత్రమే.

(D) B & C మాత్రమే.

**30.** జాబితా-Iతో జాబితా-IIని సరిపోల్చండి

| **జాబితా-I**<br>**సమాసం** | **జాబితా-II**<br>**పదం** |
|---|---|
| A. ద్విగువు | I. వనజాక్షుడు |
| B. బహువ్రీహి | II. ముల్లోకములు |
| C. ద్వంద్వ | III. ముఖపద్మము |
| D. ఉపమాన ఉత్తరపద కర్మధారయ | IV. భయభక్తులు |

దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A-IV, B-II, C-III, D-I

(B) A-III, B-II, C-I, D-IV

(C) A-II, B-I, C-IV, D-III

(D) A-III, B-IV, C-I, D-II

**31.** కింది వానిలో కొడుకు పదానికి పర్యాయపదాలు ఏవి?

A. సుతుడు

B. నందుడు

C. తనూజుడు

D. బాలుడు

దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A & C మాత్రమే.

(B) B & C మాత్రమే.

(C) C & D మాత్రమే.

(D) A & B మాత్రమే.

**32.** కాంతారము అనే పదానికి అర్థం ఏమిటి?

(A) భూమి

(B) అడవి

(C) స్త్రీ

(D) సముద్రము

**33.** 'కవిత్రయం' ఎవరు?

(A) నన్నయ, సూరన, పోతన

(B) నన్నయ, ఎర్రన, శ్రీనాథుడు

(C) ఎర్రన, తిక్కన, నన్నయ

(D) తిక్కన, పోతన, శ్రీనాథుడు

**34.** కార్తీకం తర్వాత వచ్చే మాసం ఏమిటి?

(A) శ్రావణం

(B) ఫాల్గుణం

(C) పుష్య

(D) మార్గశిర

**35.** జాబితా-Iతో జాబితా-IIని సరిపోల్చండి

| **జాబితా-I** | **జాబితా-II** |
|---|---|
| **పదం** | **పర్యాయపదం** |
| A. గృహం | I. దీప్తి |
| B. భూమి | II. తోయము |
| C. వెలుగు | III. సదనము |
| D. నీరు | IV. ఇల |

దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A-III, B-IV, C-I, D-II

(B) A-III, B-I, C-II, D-IV

(C) A-I, B-II, C-IV, D-III

(D) A-IV, B-III, C-I, D-II

**36.** 'పుత్తడిబొమ్మ పూర్ణమ్మ' గేయ రచయిత

(A) కందుకూరి

(B) గురజాడ

(C) ఆరుద్ర

(D) శ్రీశ్రీ

**37.** కింది పదాలను అర్థవంతమైన వాక్యంగా రాయండి.

A. పుండు

B. కాకి

C. ఎద్దు

D. కి ముద్దు

దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) B, A, C, D

(B) B, C, A, D

(C) B, A, D, C

(D) C, A, B, D

**38.** జాబితా-Iతో జాబితా-IIని సరిపోల్చండి

| జాబితా-I సమాసం | జాబితా-II పదం |
|---|---|
| A. పంచమీ తత్పురుష | I. మధ్యాహ్నము |
| B. ప్రథమా తత్పురుష | II. చక్రధరుడు |
| C. సప్తమీ తత్పురుష | III. దొంగ భయం |
| D. ద్వితీయా తత్పురుష | IV. మాటనేర్పరి |

దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A-I, B-II, C-III, D-IV

(B) A-I, B-II, C-IV, D-III

(C) A-III, B-II, C-IV, D-I

(D) A-III, B-I, C-IV, D-II

**39.** ఆధునికులు అనే పదానికి వ్యతిరేకపదం ఏమిటి?

(A) గ్రామీణులు

(B) అర్వాచీనులు

(C) ప్రాచీనులు

(D) విజ్ఞానులు

**40.** జాబితా-Iతో జాబితా-IIని సరిపోల్చండి

| జాబితా-I | జాబితా-II |
|---|---|
| A. కరీంనగర్ | I. కళింగాంధ్ర |
| B. కృష్ణా | II. తెలంగాణ |
| C. చిత్తూరు | III. ఆంధ్ర |
| D. శ్రీకాకుళం | IV. రాయలసీమ |

దిగువ ఇవ్వబడిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి:

(A) A-II, B-I, C-III, D-IV

(B) A-II, B-III, C-IV, D-I

(C) A-III, B-II, C-I, D-IV

(D) A-IV, B-II, C-III, D-I

**41.**

**జానపద వాజ్మయబ్రహ్మ - ఆచార్య బిరుదురాజు రామరాజు**

ఆచార్య బిరుదురాజు రామరాజు 1925 ఏప్రిల్ 16వ తేదీన వరంగల్ జిల్లా దేవనూరు గ్రామంలో జన్మించారు. విద్యార్థి దశలో అతనికి రాజకీయ అవగాహన కల్పించిన కాళోజీ నారాయణరావు, హయగ్రీవాచారి, జమలాపురం కేశవరావు, ఎమ్మెస్ రాజలింగం గార్లతో స్టేట్ కాంగ్రెస్ రాజకీయాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో చైతన్యశీలిగా పనిచేశారు.

1952లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని తెలుగువిభాగంలో మొట్టమొదటిసారిగా మౌఖిక సాహిత్యాన్ని పరిశోధన చేయడానికి "తెలుగు జానపద గేయసాహిత్యం" అనే పరిశోధనాశం తీసుకుని ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం గారి పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథాన్ని రూపొందించి, తెలుగు రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లో జానపద పరిశోధనకు మార్గదర్శకులయినారు. జానపద విజ్ఞానంపైన పరిశోధన చేస్తున్న సాహితీవేత్తలకు, మేధావులకు, పరిశోధకులకు "తెలుగు జానపద గేయసాహిత్యం" గ్రంథం నేటికీ మూలగ్రంథముగా ఉపయోగపడుతున్నది.

బిరుదురాజు రామరాజుకంటే ముందుగా మౌఖిక జానపద సాహిత్యాన్ని సేకరించి ముద్రించిన వారిలో శ్రీ నేదునూరి గంగాధరం గారు, శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి గారు, ప్రథములుగా చెప్పవచ్చు. జానపద విజ్ఞానాంశాలను గ్రామగ్రామాన సేకరించి భద్రపరిచారు. కానీ విశ్వవిద్యాలయ స్థాయిలో పరిశోధనాత్మకంగా కృషిచేసినవారు ఆచార్య బిరుదురాజు రామరాజుగారు మాత్రమే. వీరు తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఆంగ్ల భాషల్లో కూడా గ్రంథాలు వ్రాసి బహుభాషా కోవిదులుగా పేరు సంపాదించుకున్నారు.

రామరాజుగారు విజ్ఞానసర్వస్వాల్లో కూడా విశేషకృషి చేశారు. జానపద సాహిత్యము-కళలు అనే అంశంపైన 350 పైగా రచనలు చేశారు. అందులో తెలంగాణ పిల్లల పాటలు, వీరగాథలు, తెలంగాణ పల్లెపాటలు, జానపద రచనలు, గ్రామసంస్కృతి, జానపదకళలు, పదసాహిత్యము, పరిశోధనాత్మక వ్యాసాలు, జానపద విమర్శ వంటివి ఉన్నాయి. వీటితోపాటు ప్రముఖ వ్యక్తుల గురించిన వ్యాసాలు, తాళపత్ర గ్రంథాల సేకరణ మరియు పరిష్కరణలో కూడా బిరుదురాజు రామరాజు విశేషంగా కృషిచేశారు. ప్రసిద్ధి చెందిన "చరిత్రకెక్కని చరితార్థులు" గ్రంథంలో 34 మంది కవుల ప్రస్తావన గురించి విపులంగా వివరించారు. తెలుగు వీరుడు, సొరకాయలస్వామి చరిత్ర, తెలుగు సాహిత్యోద్ధారకులు వంటి గ్రంథాలను కూడా రాశారు. దైవభక్తిపరులైన తెలుగు రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక బోధనలు చేస్తున్న వారి కృషిని గురించి తెలిపే "ఆంధ్రయోగులు" పేరుతో ఏడు సంపుటాలను వెలువరించారు. ఈ గ్రంథానికి ఆచార్య బిరుదురాజు రుక్మిణిగారు కూడా భాగస్వాములైనారు.

ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ, కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లోని జానపద గేయాలను సేకరించి "త్రివేణి" పేరుతో 1960లో ప్రచురించారు. దీనికి బిరుదురాజు రామరాజు గారు, నేదునూరి గంగాధరం గారు, కృష్ణశ్రీ గారు, దోణప్ప గారు సంపాదకులుగా ఉన్నారు. బిరుదురాజు గారు 1974లో నాయని కృష్ణకుమారి గారితో కలిసి "జానపద గేయాలు-సాంఘిక చరిత్ర" అనే గ్రంథాన్ని ప్రచురించారు.

ఆచార్య బిరుదురాజు రామరాజు గారు ఏ జిల్లాకు చెందినవారు?

(A) మహబూబ్ నగర్

(B) హైదరాబాద్

(C) నల్లగొండ

(D) వరంగల్

## 42.

**జానపద వాఙ్మయబ్రహ్మ - ఆచార్య బిరుదురాజు రామరాజు**

ఆచార్య బిరుదురాజు రామరాజు 1925 ఏప్రిల్ 16వ తేదీన వరంగల్ జిల్లా దేవనూరు గ్రామంలో జన్మించారు. విద్యార్థి దశలో అతనికి రాజకీయ అవగాహన కల్పించిన కాళోజీ నారాయణరావు, హయగ్రీవాచారి, జమలాపురం కేశవరావు, ఎమ్మెస్ రాజలింగం గార్లతో స్టేట్ కాంగ్రెస్ రాజకీయాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో చైతన్యశీలిగా పనిచేశారు.

1952లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని తెలుగువిభాగంలో మొట్టమొదటిసారిగా మౌఖిక సాహిత్యాన్ని పరిశోధన చేయడానికి "తెలుగు జానపద గేయసాహిత్యం" అనే పరిశోధనాంశం తీసుకుని ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం గారి పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథాన్ని రూపొందించి, తెలుగు రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లో జానపద పరిశోధనకు మార్గదర్శకులయినారు. జానపద విజ్ఞానంపైన పరిశోధన చేస్తున్న సాహితీవేత్తలకు, మేధావులకు, పరిశోధకులకు "తెలుగు జానపద గేయసాహిత్యం" గ్రంథం నేటికీ మూలగ్రంథముగా ఉపయోగపడుతున్నది.

బిరుదురాజు రామరాజుకంటే ముందుగా మౌఖిక జానపద సాహిత్యాన్ని సేకరించి ముద్రించిన వారిలో శ్రీ నేదునూరి గంగాధరం గారు, శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి గారు, ప్రథములుగా చెప్పవచ్చు. జానపద విజ్ఞానాంశాలను గ్రామగ్రామాన సేకరించి భద్రపరిచారు. కానీ విశ్వవిద్యాలయ స్థాయిలో పరిశోధనాత్మకంగా కృషిచేసినవారు ఆచార్య బిరుదురాజు రామరాజుగారు మాత్రమే. వీరు తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఆంగ్ల భాషల్లో కూడా గ్రంథాలు వ్రాసి బహుభాషా కోవిదులుగా పేరు సంపాదించుకున్నారు.

రామరాజుగారు విజ్ఞానసర్వస్వాల్లో కూడా విశేషకృషి చేశారు. జానపద సాహిత్యము-కళలు అనే అంశంపైన 350 పైగా రచనలు చేశారు. అందులో తెలంగాణ పిల్లల పాటలు, వీరగాథలు, తెలంగాణ పల్లెపాటలు, జానపద రచనలు, గ్రామసంస్కృతి, జానపదకళలు, పదసాహిత్యము, పరిశోధనాత్మక వ్యాసాలు, జానపద విమర్శ వంటివి ఉన్నాయి. వీటితోపాటు ప్రముఖ వ్యక్తుల గురించిన వ్యాసాలు, తాళపత్ర గ్రంథాల సేకరణ మరియు పరిష్కరణలో కూడా బిరుదురాజు రామరాజు విశేషంగా కృషిచేశారు. ప్రసిద్ధి చెందిన "చరిత్రకెక్కని చరితార్థులు" గ్రంథంలో 34 మంది కవుల ప్రస్తావన గురించి విపులంగా వివరించారు. తెలుగు వీరుడు, సొరకాయలస్వామి చరిత్ర, తెలుగు సాహిత్యోద్ధారకులు వంటి గ్రంథాలను కూడా రాశారు. దైవభక్తిపరులైన తెలుగు రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక బోధనలు చేస్తున్న వారి కృషిని గురించి తెలిపే "ఆంధ్రయోగులు" పేరుతో ఏడు సంపుటాలను వెలువరించారు. ఈ గ్రంథానికి ఆచార్య బిరుదురాజు రుక్మిణిగారు కూడా భాగస్వాములైనారు.

ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ, కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లోని జానపద గేయాలను సేకరించి "త్రివేణి" పేరుతో 1960లో ప్రచురించారు. దీనికి బిరుదురాజు రామరాజు గారు, నేదునూరి గంగాధరం గారు, కృష్ణశ్రీ గారు, దోణప్ప గారు సంపాదకులుగా ఉన్నారు. బిరుదురాజు గారు 1974లో నాయని కృష్ణకుమారి గారితో కలిసి "జానపద గేయాలు-సాంఘిక చరిత్ర" అనే గ్రంథాన్ని ప్రచురించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని తెలుగు విభాగంలో మొట్టమొదటిసారిగా మౌఖిక సాహిత్యంపై పరిశోధన చేసినవారు ఎవరు?

(A) నేదునూరి గంగాధరం

(B) బిరుదురాజు రామరాజు

(C) శ్రీపాద గోపాలకృష్ణమూర్తి

(D) జమలాపురం కేశవరావు

**43.**

**జానపద వాఙ్మయబ్రహ్మ - ఆచార్య బిరుదురాజు రామరాజు**

ఆచార్య బిరుదురాజు రామరాజు 1925 ఏప్రిల్ 16వ తేదీన వరంగల్ జిల్లా దేవనూరు గ్రామంలో జన్మించారు. విద్యార్థి దశలో అతనికి రాజకీయ అవగాహన కల్పించిన కాళోజీ నారాయణరావు, హయగ్రీవాచారి, జమలాపురం కేశవరావు, ఎమ్మెస్ రాజలింగం గార్లతో స్టేట్ కాంగ్రెస్ రాజకీయాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో చైతన్యశీలిగా పనిచేశారు.

1952లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని తెలుగువిభాగంలో మొట్టమొదటిసారిగా మౌఖిక సాహిత్యాన్ని పరిశోధన చేయడానికి "తెలుగు జానపద గేయసాహిత్యం" అనే పరిశోధనాశం తీసుకుని ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం గారి పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథాన్ని రూపొందించి, తెలుగు రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లో జానపద పరిశోధనకు మార్గదర్శకులయినారు. జానపద విజ్ఞానంపైన పరిశోధన చేస్తున్న సాహితీవేత్తలకు, మేధావులకు, పరిశోధకులకు "తెలుగు జానపద గేయసాహిత్యం" గ్రంథం నేటికీ మూలగ్రంథముగా ఉపయోగపడుతున్నది.

బిరుదురాజు రామరాజుకంటే ముందుగా మౌఖిక జానపద సాహిత్యాన్ని సేకరించి ముద్రించిన వారిలో శ్రీ నేదునూరి గంగాధరం గారు, శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి గారు, ప్రథములుగా చెప్పవచ్చు. జానపద విజ్ఞానాంశాలను గ్రామగ్రామాన సేకరించి భద్రపరిచారు. కానీ విశ్వవిద్యాలయ స్థాయిలో పరిశోధనాత్మకంగా కృషిచేసినవారు ఆచార్య బిరుదురాజు రామరాజుగారు మాత్రమే. వీరు తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఆంగ్ల భాషల్లో కూడా గ్రంథాలు వ్రాసి బహుభాషా కోవిదులుగా పేరు సంపాదించుకున్నారు.

రామరాజుగారు విజ్ఞానసర్వస్వాల్లో కూడా విశేషకృషి చేశారు. జానపద సాహిత్యము-కళలు అనే అంశంపైన 350 పైగా రచనలు చేశారు. అందులో తెలంగాణ పిల్లల పాటలు, వీరగాథలు, తెలంగాణ పల్లెపాటలు, జానపద రచనలు, గ్రామసంస్కృతి, జానపదకళలు, పదసాహిత్యము, పరిశోధనాత్మక వ్యాసాలు, జానపద విమర్శ వంటివి ఉన్నాయి. వీటితోపాటు ప్రముఖ వ్యక్తుల గురించిన వ్యాసాలు, తాళపత్ర గ్రంథాల సేకరణ మరియు పరిష్కరణలో కూడా బిరుదురాజు రామరాజు విశేషంగా కృషిచేశారు. ప్రసిద్ధి చెందిన "చరిత్రకెక్కని చరితార్థులు" గ్రంథంలో 34 మంది కవుల ప్రస్తావన గురించి విపులంగా వివరించారు. తెలుగు వీరుడు, సొరకాయలస్వామి చరిత్ర, తెలుగు సాహిత్యోద్ధారకులు వంటి గ్రంథాలను కూడా రాశారు. దైవభక్తిపరులైన తెలుగు రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక బోధనలు చేస్తున్న వారి కృషిని గురించి తెలిపే "ఆంధ్రయోగులు" పేరుతో ఏడు సంపుటాలను వెలువరించారు. ఈ గ్రంథానికి ఆచార్య బిరుదురాజు రుక్మిణిగారు కూడా భాగస్వాములైనారు.

ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ, కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లోని జానపద గేయాలను సేకరించి "త్రివేణి" పేరుతో 1960లో ప్రచురించారు. దీనికి బిరుదురాజు రామరాజు గారు, నేదునూరి గంగాధరం గారు, కృష్ణశ్రీ గారు, దోణప్ప గారు సంపాదకులుగా ఉన్నారు. బిరుదురాజు గారు 1974లో నాయని కృష్ణకుమారి గారితో కలిసి "జానపద గేయాలు-సాంఘిక చరిత్ర" అనే గ్రంథాన్ని ప్రచురించారు.

"చరిత్రకెక్కని చరితార్థులు" గ్రంథంలో ఎంతమంది కవుల ప్రస్తావన ఉంది?

(A) 350

(B) 35

(C) 340

(D) 34

**44.**

**జానపద వాఙ్మయబ్రహ్మ - ఆచార్య బిరుదురాజు రామరాజు**

ఆచార్య బిరుదురాజు రామరాజు 1925 ఏప్రిల్ 16వ తేదీన వరంగల్ జిల్లా దేవనూరు గ్రామంలో జన్మించారు. విద్యార్థి దశలో అతనికి రాజకీయ అవగాహన కల్పించిన కాళోజీ నారాయణరావు, హయగ్రీవాచారి, జమలాపురం కేశవరావు, ఎమ్మెస్ రాజలింగం గార్లతో స్టేట్ కాంగ్రెస్ రాజకీయాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో చైతన్యశీలిగా పనిచేశారు.

1952లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని తెలుగువిభాగంలో మొట్టమొదటిసారిగా మౌఖిక సాహిత్యాన్ని పరిశోధన చేయడానికి "తెలుగు జానపద గేయసాహిత్యం" అనే పరిశోధనాశం తీసుకుని ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం గారి పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథాన్ని రూపొందించి, తెలుగు రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లో జానపద పరిశోధనకు మార్గదర్శకులయినారు. జానపద విజ్ఞానంపైన పరిశోధన చేస్తున్న సాహితీవేత్తలకు, మేధావులకు, పరిశోధకులకు "తెలుగు జానపద గేయసాహిత్యం" గ్రంథం నేటికీ మూలగ్రంథముగా ఉపయోగపడుతున్నది.

బిరుదురాజు రామరాజుకంటే ముందుగా మౌఖిక జానపద సాహిత్యాన్ని సేకరించి ముద్రించిన వారిలో శ్రీ నేదునూరి గంగాధరం గారు, శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి గారు, ప్రథములుగా చెప్పవచ్చు. జానపద విజ్ఞానాంశాలను గ్రామగ్రామాన సేకరించి భద్రపరిచారు. కానీ విశ్వవిద్యాలయ స్థాయిలో పరిశోధనాత్మకంగా కృషిచేసినవారు ఆచార్య బిరుదురాజు రామరాజుగారు మాత్రమే. వీరు తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఆంగ్ల భాషల్లో కూడా గ్రంథాలు వ్రాసి బహుభాషా కోవిదులుగా పేరు సంపాదించుకున్నారు.

రామరాజుగారు విజ్ఞానసర్వస్వాల్లో కూడా విశేషకృషి చేశారు. జానపద సాహిత్యము-కళలు అనే అంశంపైన 350 పైగా రచనలు చేశారు. అందులో తెలంగాణ పిల్లల పాటలు, వీరగాథలు, తెలంగాణ పల్లెపాటలు, జానపద రచనలు, గ్రామసంస్కృతి, జానపదకళలు, పదసాహిత్యము, పరిశోధనాత్మక వ్యాసాలు, జానపద విమర్శ వంటివి ఉన్నాయి. వీటితోపాటు ప్రముఖ వ్యక్తుల గురించిన వ్యాసాలు, తాళపత్ర గ్రంథాల సేకరణ మరియు పరిష్కరణలో కూడా బిరుదురాజు రామరాజు విశేషంగా కృషిచేశారు. ప్రసిద్ధి చెందిన "చరిత్రకెక్కని చరితార్థులు" గ్రంథంలో 34 మంది కవుల ప్రస్తావన గురించి విపులంగా వివరించారు. తెలుగు వీరుడు, సొరకాయలస్వామి చరిత్ర, తెలుగు సాహిత్యోద్ధారకులు వంటి గ్రంథాలను కూడా రాశారు. దైవభక్తిపరులైన తెలుగు రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక బోధనలు చేస్తున్న వారి కృషిని గురించి తెలిపే "ఆంధ్రయోగులు" పేరుతో ఏడు సంపుటాలను వెలువరించారు. ఈ గ్రంథానికి ఆచార్య బిరుదురాజు రుక్మిణిగారు కూడా భాగస్వాములైనారు.

ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ, కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లోని జానపద గేయాలను సేకరించి "త్రివేణి" పేరుతో 1960లో ప్రచురించారు. దీనికి బిరుదురాజు రామరాజు గారు, నేదునూరి గంగాధరం గారు, కృష్ణశ్రీ గారు, దోణప్ప గారు సంపాదకులుగా ఉన్నారు. బిరుదురాజు గారు 1974లో నాయని కృష్ణకుమారి గారితో కలిసి "జానపద గేయాలు-సాంఘిక చరిత్ర" అనే గ్రంథాన్ని ప్రచురించారు.

"ఆంధ్రయోగులు" గ్రంథం వెలువరించడంలో భాగస్వాములు అయినవారు ఎవరు?

(A) కృష్ణకుమారి

(B) త్రివేణి

(C) రుక్మిణి

(D) రాజలింగం

**45.**

**జానపద వాఙ్మయబ్రహ్మ - ఆచార్య బిరుదురాజు రామరాజు**

ఆచార్య బిరుదురాజు రామరాజు 1925 ఏప్రిల్ 16వ తేదీన వరంగల్ జిల్లా దేవనూరు గ్రామంలో జన్మించారు. విద్యార్థి దశలో అతనికి రాజకీయ అవగాహన కల్పించిన కాళోజీ నారాయణరావు, హయగ్రీవాచారి, జమలాపురం కేశవరావు, ఎమ్మెస్ రాజలింగం గార్లతో స్టేట్ కాంగ్రెస్ రాజకీయాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో చైతన్యశీలిగా పనిచేశారు.

1952లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని తెలుగువిభాగంలో మొట్టమొదటిసారిగా మౌఖిక సాహిత్యాన్ని పరిశోధన చేయడానికి "తెలుగు జానపద గేయసాహిత్యం" అనే పరిశోధనాశం తీసుకుని ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం గారి పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథాన్ని రూపొందించి, తెలుగు రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల్లో జానపద పరిశోధనకు మార్గదర్శకులయినారు. జానపద విజ్ఞానంపైన పరిశోధన చేస్తున్న సాహితీవేత్తలకు, మేధావులకు, పరిశోధకులకు "తెలుగు జానపద గేయసాహిత్యం" గ్రంథం నేటికీ మూలగ్రంథముగా ఉపయోగపడుతున్నది.

బిరుదురాజు రామరాజుకంటే ముందుగా మౌఖిక జానపద సాహిత్యాన్ని సేకరించి ముద్రించిన వారిలో శ్రీ నేదునూరి గంగాధరం గారు, శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి గారు, ప్రథములుగా చెప్పవచ్చు. జానపద విజ్ఞానాంశాలను గ్రామగ్రామాన సేకరించి భద్రపరిచారు. కానీ విశ్వవిద్యాలయ స్థాయిలో పరిశోధనాత్మకంగా కృషిచేసినవారు ఆచార్య బిరుదురాజు రామరాజుగారు మాత్రమే. వీరు తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం, ఆంగ్ల భాషల్లో కూడా గ్రంథాలు వ్రాసి బహుభాషా కోవిదులుగా పేరు సంపాదించుకున్నారు.

రామరాజుగారు విజ్ఞానసర్వస్వాల్లో కూడా విశేషకృషి చేశారు. జానపద సాహిత్యము-కళలు అనే అంశంపైన 350 పైగా రచనలు చేశారు. అందులో తెలంగాణ పిల్లల పాటలు, వీరగాథలు, తెలంగాణ పల్లెపాటలు, జానపద రచనలు, గ్రామసంస్కృతి, జానపదకళలు, పదసాహిత్యము, పరిశోధనాత్మక వ్యాసాలు, జానపద విమర్శ వంటివి ఉన్నాయి. వీటితోపాటు ప్రముఖ వ్యక్తుల గురించిన వ్యాసాలు, తాళపత్ర గ్రంథాల సేకరణ మరియు పరిష్కరణలో కూడా బిరుదురాజు రామరాజు విశేషంగా కృషిచేశారు. ప్రసిద్ధి చెందిన "చరిత్రకెక్కని చరితార్థులు" గ్రంథంలో 34 మంది కవుల ప్రస్తావన గురించి విపులంగా వివరించారు. తెలుగు వీరుడు, సొరకాయలస్వామి చరిత్ర, తెలుగు సాహిత్యోద్ధారకులు వంటి గ్రంథాలను కూడా రాశారు. దైవభక్తిపరులైన తెలుగు రాష్ట్రాల్లో ఆధ్యాత్మిక బోధనలు చేస్తున్న వారి కృషిని గురించి తెలిపే "ఆంధ్రయోగులు" పేరుతో ఏడు సంపుటాలను వెలువరించారు. ఈ గ్రంథానికి ఆచార్య బిరుదురాజు రుక్మిణిగారు కూడా భాగస్వాములైనారు.

ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ, కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లోని జానపద గేయాలను సేకరించి "త్రివేణి" పేరుతో 1960లో ప్రచురించారు. దీనికి బిరుదురాజు రామరాజు గారు, నేదునూరి గంగాధరం గారు, కృష్ణశ్రీ గారు, దొణప్ప గారు సంపాదకులుగా ఉన్నారు. బిరుదురాజు గారు 1974లో నాయని కృష్ణకుమారి గారితో కలిసి "జానపద గేయాలు-సాంఘిక చరిత్ర" అనే గ్రంథాన్ని ప్రచురించారు.

జానపదవిజ్ఞానం గురించి నేటికీ మూలగ్రంథంగా ఉపయోగపడుతున్న గ్రంథం ఏది?

(A) జానపద సాహిత్యము-కళలు

(B) జానపద గేయాలు - సాంఘిక చరిత్ర

(C) విజ్ఞాన సర్వస్వాలు

(D) తెలుగు జానపద గేయ సాహిత్యం

## 46.

**కుతుబ్‌షాహీ వంశ పరిచయం**

శ్రీకృష్ణదేవరాయలు "దేశభాషలందు తెలుగులెస్స" అని, ఇటలీదేశ రాయబారి అయిన నికోలే కాంటే "ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్" అని తెలుగుభాషని కొనియాడారు.

ఈ తెలుగుదేశంపై ఎంతోమంది విదేశీయులు దండయాత్రలు చేశారు. ఈ దేశాన్ని హిందూ, ముస్లిం, తెల్లదొరలు పరిపాలించారు. కానీ, తెలుగుభాషలో ఉన్న సంస్కృతి-సంప్రదాయాలు ఏమాత్రం చెక్కుచెదరలేదు. వారు కూడా తెలుగుభాషలో ఉన్న మాధుర్యానికి ఆకర్షితులైనారు. కవులను, పండితులను వీరు ఆదరించారు. కుతుబ్‌షాహీలు పరమతస్థులైనప్పటికీ తెలుగుభాషా వికాసానికి కృషి చేశారు.

కాకతీయులు, బహమనీ సుల్తానుల రాజ్యాల పతనానంతరం కుతుబ్‌షాహీలు రాజ్యానికి వచ్చారు. గోల్కొండను రాజధానిగా చేసుకుని క్రీ.శ. 1512 నుంచి క్రీ.శ. 1687 వరకూ పాలించారు. ఈ వంశీయులు పార్సీతోపాటు తెలుగు సాహిత్యాన్ని, తెలుగు కవుల్ని పోషించినారు.

కుతుబ్‌షాహీ రాజ్య స్థాపకుడు సుల్తాన్ కులీ. ఇతనికి 'బడే మాలిక్', 'కుతుబ్-ఉల్-ముల్క్' అనే బిరుదులు ఉన్నాయి. అతడు తురుష్క తెగ ఖారాకునీల్‌కు చెందినవాడు. ఇతడు మొగల్ వంశ స్థాపకుడైన బాబర్‌కు, చివరి ఢిల్లీ సుల్తాన్ అయిన ఇబ్రహీం లోడీకి, శ్రీకృష్ణదేవరాయలకు, మహమ్మద్ షాకు, యూసఫ్ ఆదిల్‌షాకు సమకాలికుడు. ఇతని పూర్వీకులు మధ్య ఆసియాలోని దక్షిణ ఇరాన్‌లోని 'హందం' రాజ్యాధిపతులు. ఇతడు క్రీ.శ. 1451లో హందంలో జన్మించాడు. తల్లి మాలిక్ స్వాలె, తండ్రి షేక్ కులీ. వీరు మధ్యఆసియాలో రాజకీయ ప్రాబల్యంకోసం క్రీ.శ. 1463కి ముందే 'ఆకునేవ్' తెగతో పోరాడారు. ఓటమి పాలైన ఇతని తండ్రి, అతని పినతండ్రి అల్లాకులీతో కలిసి యువకుడైన కులీ కుతుబ్-ఉల్-ముల్క్ భారతదేశానికి వచ్చారు.

ఈయన తన పినతండ్రితో కలిసి దక్కన్‌లోని బహమనీ రాజ్య కేంద్రమైన గుల్బర్గాకు చేరుకున్నాడు. వేటలో అతని ప్రావీణ్యాన్ని గమనించిన సుల్తాన్ సంతోషంతో అతని ఖర్చులకోసం వరంగల్ జాగీరుని ప్రసాదించాడు. క్రీ.శ. 1496లో బహమనీ ప్రభువు సుల్తాన్ కులీని కుతుబ్-ఉల్-ముల్క్ అనే బిరుదిచ్చి, తెలుగుదేశంపైన అధికారిగా నియమించాడు. గోల్కొండ 'తరఫ్‌దార్' గా సుల్తాన్ కులీ పరిపాలించాడు. క్రీ.శ. 1518లో బహమనీ ప్రభువు మహమ్మద్ మరణించేవరకూ సామంతుడిగానే పరిపాలించాడు. ఆ తరువాత 'కుతుబ్‌షా' అనే బిరుదుని పొంది స్వతంత్రుడయ్యాడు. బహమనీ పరిపాలనలో వరంగల్లు వరకే పరిమితమైన రాజ్యాన్ని క్రీ.శ. 1543 నాటికి మచిలీపట్నం దాకా విస్తరించాడు. తన రాజ్యంలోని ప్రజలు ఎక్కువశాతం హిందువులే ఉండడం చూశాడు. తాను పరదేశీయుడనీ, ఇతరమతం వాడననీ భేదాభిప్రాయాలు రాకుండా ప్రజలను అనురాగంతో చూసుకున్నాడు.

గోల్కొండ రాజ్య స్థాపకుడైన సుల్తాన్ కులీకి ఆరుగురు కుమారులు. వీరు హైదర్ అలీ, కుతుబుద్దీన్, జంషీద్ కులీ, అబ్దుల్ కరీం, దౌలత్ కులీ, ఇబ్రహీం కులీ కుతుబ్‌షా. వీరిలో ముఖ్యుడు ఇబ్రహీం కులీ కుతుబ్‌షా.

### ఈ కింది వారిలో ముఖ్యమైనవాడు ఎవరు?

(A) జంషీద్ కులీ

(B) హైదర్ అలీ

(C) ఇబ్రహీం కులీ కుతుబ్‌షా

(D) దౌలత్ కులీ

## 47.

**కుతుబ్‌షాహీ వంశ పరిచయం**

శ్రీకృష్ణదేవరాయలు "దేశభాషలందు తెలుగులెస్స" అని, ఇటలీదేశ రాయబారి అయిన నికోలే కాంటే "ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్" అని తెలుగుభాషని కొనియాడారు.

ఈ తెలుగుదేశంపై ఎంతోమంది విదేశీయులు దండయాత్రలు చేశారు. ఈ దేశాన్ని హిందూ, ముస్లిం, తెల్లదొరలు పరిపాలించారు. కానీ, తెలుగుభాషలో ఉన్న సంస్కృతి-సంప్రదాయాలు ఏమాత్రం చెక్కుచెదరలేదు. వారు కూడా తెలుగుభాషలో ఉన్న మాధుర్యానికి ఆకర్షితులైనారు. కవులను, పండితులను వీరు ఆదరించారు. కుతుబ్‌షాహీలు పరమతస్థులైనప్పటికీ తెలుగుభాషా వికాసానికి కృషి చేశారు.

కాకతీయులు, బహమనీ సుల్తానుల రాజ్యాల పతనానంతరం కుతుబ్‌షాహీలు రాజ్యానికి వచ్చారు. గోల్కొండను రాజధానిగా చేసుకుని క్రీ.శ. 1512 నుంచి క్రీ.శ. 1687 వరకూ పాలించారు. ఈ వంశీయులు పార్సీతోపాటు తెలుగు సాహిత్యాన్ని, తెలుగు కవుల్ని పోషించినారు.

కుతుబ్‌షాహీ రాజ్య స్థాపకుడు సుల్తాన్ కులీ. ఇతనికి 'బడే మాలిక్', 'కుతుబ్-ఉల్-ముల్క్' అనే బిరుదులు ఉన్నాయి. అతడు తురుష్క తెగ ఖారాకునీల్‌కు చెందినవాడు. ఇతడు మొగల్ వంశ స్థాపకుడైన బాబర్‌కు, చివరి ఢిల్లీ సుల్తాన్ అయిన ఇబ్రహీం లోడీకి, శ్రీకృష్ణదేవరాయలకు, మహమ్మద్ షాకు, యూసఫ్ ఆదిల్‌షాకు సమకాలికుడు. ఇతని పూర్వీకులు మధ్య ఆసియాలోని దక్షిణ ఇరాన్‌లోని 'హందం' రాజ్యాధిపతులు. ఇతడు క్రీ.శ. 1451లో హందంలో జన్మించాడు. తల్లి మాలిక్ స్వాలె, తండ్రి షేక్ కులీ. వీరు మధ్యఆసియాలో రాజకీయ ప్రాబల్యంకోసం క్రీ.శ. 1463కి ముందే 'ఆకునేవ్' తెగతో పోరాడారు. ఓటమి పాలైన ఇతని తండ్రి, అతని పినతండ్రి అల్లాకులీతో కలిసి యువకుడైన కులీ కుతుబ్-ఉల్-ముల్క్ భారతదేశానికి వచ్చారు.

ఈయన తన పినతండ్రితో కలిసి దక్కన్‌లోని బహమనీ రాజ్య కేంద్రమైన గుల్బర్గాకు చేరుకున్నాడు. వేటలో అతని ప్రావీణ్యాన్ని గమనించిన సుల్తాన్ సంతోషంతో అతని ఖర్చులకోసం వరంగల్ జాగీరుని ప్రసాదించాడు. క్రీ.శ. 1496లో బహమనీ ప్రభువు సుల్తాన్ కులీని కుతుబ్-ఉల్-ముల్క్ అనే బిరుదిచ్చి, తెలుగుదేశంపైన అధికారిగా నియమించాడు. గోల్కొండ 'తరఫ్‌దార్' గా సుల్తాన్ కులీ పరిపాలించాడు. క్రీ.శ. 1518లో బహమనీ ప్రభువు మహమ్మద్ మరణించేవరకూ సామంతుడిగానే పరిపాలించాడు. ఆ తరువాత 'కుతుబ్‌షా' అనే బిరుదుని పొంది స్వతంత్రుడయ్యాడు. బహమనీ పరిపాలనలో వరంగల్లు వరకే పరిమితమైన రాజ్యాన్ని క్రీ.శ. 1543 నాటికి మచిలీపట్నం దాకా విస్తరించాడు. తన రాజ్యంలోని ప్రజలు ఎక్కువశాతం హిందువులే ఉండడం చూశాడు. తాను పరదేశీయుడనీ, ఇతరమతం వాడననీ భేదాభిప్రాయాలు రాకుండా ప్రజలను అనురాగంతో చూసుకున్నాడు.

గోల్కొండ రాజ్య స్థాపకుడైన సుల్తాన్ కులీకి ఆరుగురు కుమారులు. వీరు హైదర్ అలీ, కుతుబుద్దీన్, జంషీద్ కులీ, అబ్దుల్ కరీం, దౌలత్ కులీ, ఇబ్రహీం కులీ కుతుబ్‌షా. వీరిలో ముఖ్యుడు ఇబ్రహీం కులీ కుతుబ్‌షా.

### సుల్తాన్ కులీ పూర్వీకులు ఏ దేశంవారు?

(A) ఇరాక్

(B) ఇరాన్

(C) మంగోలియా

(D) భారత్

## 48.

**కుతుబ్‌షాహీ వంశ పరిచయం**

శ్రీకృష్ణదేవరాయలు "దేశభాషలందు తెలుగులెస్స" అని, ఇటలీదేశ రాయబారి అయిన నికోలే కాంటే "ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్" అని తెలుగుభాషని కొనియాడారు.

ఈ తెలుగుదేశంపై ఎంతోమంది విదేశీయులు దండయాత్రలు చేశారు. ఈ దేశాన్ని హిందూ, ముస్లిం, తెల్లదొరలు పరిపాలించారు. కానీ, తెలుగుభాషలో ఉన్న సంస్కృతి-సంప్రదాయాలు ఏమాత్రం చెక్కుచెదరలేదు. వారు కూడా తెలుగుభాషలో ఉన్న మాధుర్యానికి ఆకర్షితులైనారు. కవులను, పండితులను వీరు ఆదరించారు. కుతుబ్‌షాహీలు పరమతస్థులైనప్పటికీ తెలుగుభాషా వికాసానికి కృషి చేశారు.

కాకతీయులు, బహమనీ సుల్తానుల రాజ్యాల పతనానంతరం కుతుబ్‌షాహీలు రాజ్యానికి వచ్చారు. గోల్కొండను రాజధానిగా చేసుకుని క్రీ.శ. 1512 నుంచి క్రీ.శ. 1687 వరకూ పాలించారు. ఈ వంశీయులు పార్సీతోపాటు తెలుగు సాహిత్యాన్ని, తెలుగు కవుల్ని పోషించినారు.

కుతుబ్‌షాహీ రాజ్య స్థాపకుడు సుల్తాన్ కులీ. ఇతనికి 'బడే మాలిక్', 'కుతుబ్-ఉల్-ముల్క్' అనే బిరుదులు ఉన్నాయి. అతడు తురుష్క తెగ ఖారాకునీల్‌కు చెందినవాడు. ఇతడు మొగల్ వంశ స్థాపకుడైన బాబర్‌కు, చివరి ఢిల్లీ సుల్తాన్ అయిన ఇబ్రహీం లోడీకి, శ్రీకృష్ణదేవరాయలకు, మహమ్మద్ షాకు, యూసఫ్ ఆదిల్‌షాకు సమకాలికుడు. ఇతని పూర్వీకులు మధ్య ఆసియాలోని దక్షిణ ఇరాన్‌లోని 'హందం' రాజ్యాధిపతులు. ఇతడు క్రీ.శ. 1451లో హందంలో జన్మించాడు. తల్లి మాలిక్ స్వాలె, తండ్రి షేక్ కులీ. వీరు మధ్యఆసియాలో రాజకీయ ప్రాబల్యంకోసం క్రీ.శ. 1463కి ముందే 'ఆకునేవ్' తెగతో పోరాడారు. ఓటమి పాలైన ఇతని తండ్రి, అతని పినతండ్రి అల్లాకులీతో కలిసి యువకుడైన కులీ కుతుబ్-ఉల్-ముల్క్ భారతదేశానికి వచ్చారు.

ఈయన తన పినతండ్రితో కలిసి దక్కన్‌లోని బహమనీ రాజ్య కేంద్రమైన గుల్బర్గాకు చేరుకున్నాడు. వేటలో అతని ప్రావీణ్యాన్ని గమనించిన సుల్తాన్ సంతోషంతో అతని ఖర్చులకోసం వరంగల్ జాగీరుని ప్రసాదించాడు. క్రీ.శ. 1496లో బహమనీ ప్రభువు సుల్తాన్ కులీని కుతుబ్-ఉల్-ముల్క్ అనే బిరుదిచ్చి, తెలుగుదేశంపైన అధికారిగా నియమించాడు. గోల్కొండ 'తరఫ్‌దార్' గా సుల్తాన్ కులీ పరిపాలించాడు. క్రీ.శ. 1518లో బహమనీ ప్రభువు మహమ్మద్ మరణించేవరకూ సామంతుడిగానే పరిపాలించాడు. ఆ తరువాత 'కుతుబ్‌షా' అనే బిరుదుని పొంది స్వతంత్రుడయ్యాడు. బహమనీ పరిపాలనలో వరంగల్లు వరకే పరిమితమైన రాజ్యాన్ని క్రీ.శ. 1543 నాటికి మచిలీపట్నం దాకా విస్తరించాడు. తన రాజ్యంలోని ప్రజలు ఎక్కువశాతం హిందువులే ఉండడం చూశాడు. తాను పరదేశీయుడనీ, ఇతరమతం వాడననీ భేదాభిప్రాయాలు రాకుండా ప్రజలను అనురాగంతో చూసుకున్నాడు.

గోల్కొండ రాజ్య స్థాపకుడైన సుల్తాన్ కులీకి ఆరుగురు కుమారులు. వీరు హైదర్ అలీ, కుతుబుద్దీన్, జంషీద్ కులీ, అబ్దుల్ కరీం, దౌలత్ కులీ, ఇబ్రహీం కులీ కుతుబ్‌షా. వీరిలో ముఖ్యుడు ఇబ్రహీం కులీ కుతుబ్‌షా.

చివరి ఢిల్లీ సుల్తాన్ ఎవరు?

(A) బాబర్

(B) మహమ్మద్ షా

(C) ఇబ్రహీం లోడి

(D) యూసఫ్ ఆదిల్ షా

## 49.

**కుతుబ్‌షాహీ వంశ పరిచయం**

శ్రీకృష్ణదేవరాయలు "దేశభాషలందు తెలుగులెస్స" అని, ఇటలీదేశ రాయబారి అయిన నికోలే కాంటే "ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్" అని తెలుగుభాషని కొనియాడారు.

ఈ తెలుగుదేశంపై ఎంతోమంది విదేశీయులు దండయాత్రలు చేశారు. ఈ దేశాన్ని హిందూ, ముస్లిం, తెల్లదొరలు పరిపాలించారు. కానీ, తెలుగుభాషలో ఉన్న సంస్కృతి-సంప్రదాయాలు ఏమాత్రం చెక్కుచెదరలేదు. వారు కూడా తెలుగుభాషలో ఉన్న మాధుర్యానికి ఆకర్షితులైనారు. కవులను, పండితులను వీరు ఆదరించారు. కుతుబ్‌షాహీలు పరమతస్థులైనప్పటికీ తెలుగుభాషా వికాసానికి కృషి చేశారు.

కాకతీయులు, బహమనీ సుల్తానుల రాజ్యాల పతనానంతరం కుతుబ్‌షాహీలు రాజ్యానికి వచ్చారు. గోల్కొండను రాజధానిగా చేసుకుని క్రీ.శ. 1512 నుంచి క్రీ.శ. 1687 వరకూ పాలించారు. ఈ వంశీయులు పార్సీతోపాటు తెలుగు సాహిత్యాన్ని, తెలుగు కవుల్ని పోషించినారు.

కుతుబ్‌షాహీ రాజ్య స్థాపకుడు సుల్తాన్ కులీ. ఇతనికి 'బడే మాలిక్', 'కుతుబ్-ఉల్-ముల్క్' అనే బిరుదులు ఉన్నాయి. అతడు తురుష్క తెగ ఖారాకునీల్‌కు చెందినవాడు. ఇతడు మొగల్ వంశ స్థాపకుడైన బాబర్‌కు, చివరి ఢిల్లీ సుల్తాన్ అయిన ఇబ్రహీం లోడీకి, శ్రీకృష్ణదేవరాయలకు, మహమ్మద్ షాకు, యూసఫ్ ఆదిల్‌షాకు సమకాలికుడు. ఇతని పూర్వీకులు మధ్య ఆసియాలోని దక్షిణ ఇరాన్‌లోని 'హందం' రాజ్యాధిపతులు. ఇతడు క్రీ.శ. 1451లో హందంలో జన్మించాడు. తల్లి మాలిక్ స్వాలె, తండ్రి షేక్ కులీ. వీరు మధ్యఆసియాలో రాజకీయ ప్రాబల్యంకోసం క్రీ.శ. 1463కి ముందే 'ఆకునేవ్' తెగతో పోరాడారు. ఓటమి పాలైన ఇతని తండ్రి, అతని పినతండ్రి అల్లాకులీతో కలిసి యువకుడైన కులీ కుతుబ్-ఉల్-ముల్క్ భారతదేశానికి వచ్చారు.

ఈయన తన పినతండ్రితో కలిసి దక్కన్‌లోని బహమనీ రాజ్య కేంద్రమైన గుల్బర్గాకు చేరుకున్నాడు. వేటలో అతని ప్రావీణ్యాన్ని గమనించిన సుల్తాన్ సంతోషంతో అతని ఖర్చులకోసం వరంగల్ జాగీరుని ప్రసాదించాడు. క్రీ.శ. 1496లో బహమనీ ప్రభువు సుల్తాన్ కులీని కుతుబ్-ఉల్-ముల్క్ అనే బిరుదిచ్చి, తెలుగుదేశంపైన అధికారిగా నియమించాడు. గోల్కొండ 'తరఫ్‌దార్' గా సుల్తాన్ కులీ పరిపాలించాడు. క్రీ.శ. 1518లో బహమనీ ప్రభువు మహమ్మద్ మరణించేవరకూ సామంతుడిగానే పరిపాలించాడు. ఆ తరువాత 'కుతుబ్‌షా' అనే బిరుదుని పొంది స్వతంత్రుడయ్యాడు. బహమనీ పరిపాలనలో వరంగల్లు వరకే పరిమితమైన రాజ్యాన్ని క్రీ.శ. 1543 నాటికి మచిలీపట్నం దాకా విస్తరించాడు. తన రాజ్యంలోని ప్రజలు ఎక్కువశాతం హిందువులే ఉండడం చూశాడు. తాను పరదేశీయుడనీ, ఇతరమతం వాడననీ భేదాభిప్రాయాలు రాకుండా ప్రజలను అనురాగంతో చూసుకున్నాడు.

గోల్కొండ రాజ్య స్థాపకుడైన సుల్తాన్ కులీకి ఆరుగురు కుమారులు. వీరు హైదర్ అలీ, కుతుబుద్దీన్, జంషీద్ కులీ, అబ్దుల్ కరీం, దౌలత్ కులీ, ఇబ్రహీం కులీ కుతుబ్‌షా. వీరిలో ముఖ్యుడు ఇబ్రహీం కులీ కుతుబ్‌షా.

సుల్తాన్ కులీ తన పినతండ్రితో కలిసి భారతదేశంలోని ఏ నగరానికి చేరుకున్నాడు?

(A) గుల్బర్గా

(B) వరంగల్

(C) గోల్కొండ

(D) దక్కన్

**50.**

**కుతుబ్‌షాహీ వంశ పరిచయం**

శ్రీకృష్ణదేవరాయలు "దేశభాషలందు తెలుగులెస్స" అని, ఇటలీదేశ రాయబారి అయిన నికోలే కాంటే "ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్" అని తెలుగుభాషని కొనియాడారు.

ఈ తెలుగుదేశంపై ఎంతోమంది విదేశీయులు దండయాత్రలు చేశారు. ఈ దేశాన్ని హిందూ, ముస్లిం, తెల్లదొరలు పరిపాలించారు. కానీ, తెలుగుభాషలో ఉన్న సంస్కృతి-సంప్రదాయాలు ఏమాత్రం చెక్కుచెదరలేదు. వారు కూడా తెలుగుభాషలో ఉన్న మాధుర్యానికి ఆకర్షితులైనారు. కవులను, పండితులను వీరు ఆదరించారు. కుతుబ్‌షాహీలు పరమతస్థులైనప్పటికీ తెలుగుభాషా వికాసానికి కృషి చేశారు.

కాకతీయులు, బహమనీ సుల్తానుల రాజ్యాల పతనానంతరం కుతుబ్‌షాహీలు రాజ్యానికి వచ్చారు. గోల్కొండను రాజధానిగా చేసుకుని క్రీ.శ. 1512 నుంచి క్రీ.శ. 1687 వరకూ పాలించారు. ఈ వంశీయులు పార్సీతోపాటు తెలుగు సాహిత్యాన్ని, తెలుగు కవుల్ని పోషించినారు.

కుతుబ్‌షాహీ రాజ్య స్థాపకుడు సుల్తాన్ కులీ. ఇతనికి 'బడే మాలిక్', 'కుతుబ్-ఉల్-ముల్క్' అనే బిరుదులు ఉన్నాయి. అతడు తురుష్క తెగ ఖారాకునీల్‌కు చెందినవాడు. ఇతడు మొగల్ వంశ స్థాపకుడైన బాబర్‌కు, చివరి ఢిల్లీ సుల్తాన్ అయిన ఇబ్రహీం లోడీకి, శ్రీకృష్ణదేవరాయలకు, మహమ్మద్ షాకు, యూసఫ్ ఆదిల్‌షాకు సమకాలికుడు. ఇతని పూర్వీకులు మధ్య ఆసియాలోని దక్షిణ ఇరాన్‌లోని 'హందం' రాజ్యాధిపతులు. ఇతడు క్రీ.శ. 1451లో హందంలో జన్మించాడు. తల్లి మాలిక్ స్వాలె, తండ్రి షేక్ కులీ. వీరు మధ్యఆసియాలో రాజకీయ ప్రాబల్యంకోసం క్రీ.శ. 1463కి ముందే 'ఆకునేవ్' తెగతో పోరాడారు. ఓటమి పాలైన ఇతని తండ్రి, అతని పినతండ్రి అల్లాకులీతో కలిసి యువకుడైన కులీ కుతుబ్-ఉల్-ముల్క్ భారతదేశానికి వచ్చారు.

ఈయన తన పినతండ్రితో కలిసి దక్కన్‌లోని బహమనీ రాజ్య కేంద్రమైన గుల్బర్గాకు చేరుకున్నాడు. వేటలో అతని ప్రావీణ్యాన్ని గమనించిన సుల్తాన్ సంతోషంతో అతని ఖర్చులకోసం వరంగల్ జాగీరుని ప్రసాదించాడు. క్రీ.శ. 1496లో బహమనీ ప్రభువు సుల్తాన్ కులీని కుతుబ్-ఉల్-ముల్క్ అనే బిరుదిచ్చి, తెలుగుదేశంపైన అధికారిగా నియమించాడు. గోల్కొండ 'తరఫ్‌దార్' గా సుల్తాన్ కులీ పరిపాలించాడు. క్రీ.శ. 1518లో బహమనీ ప్రభువు మహమ్మద్ మరణించేవరకూ సామంతుడిగానే పరిపాలించాడు. ఆ తరువాత 'కుతుబ్‌షా' అనే బిరుదుని పొంది స్వతంత్రుడయ్యాడు. బహమనీ పరిపాలనలో వరంగల్లు వరకే పరిమితమైన రాజ్యాన్ని క్రీ.శ. 1543 నాటికి మచిలీపట్నం దాకా విస్తరించాడు. తన రాజ్యంలోని ప్రజలు ఎక్కువశాతం హిందువులే ఉండడం చూశాడు. తాను పరదేశీయుడనీ, ఇతరమతం వాడననీ భేదాభిప్రాయాలు రాకుండా ప్రజలను అనురాగంతో చూసుకున్నాడు.

గోల్కొండ రాజ్య స్థాపకుడైన సుల్తాన్ కులీకి ఆరుగురు కుమారులు. వీరు హైదర్ అలీ, కుతుబుద్దీన్, జంషీద్ కులీ, అబ్దుల్ కరీం, దౌలత్ కులీ, ఇబ్రహీం కులీ కుతుబ్‌షా. వీరిలో ముఖ్యుడు ఇబ్రహీం కులీ కుతుబ్‌షా.

గోల్కొండ రాజ్య స్థాపకుడు ఎవరు?

(A) బాబర్

(B) హైదర్ అలీ

(C) ఇబ్రహీం కులీ కుతుబ్‌షా

(D) సుల్తాన్ కులీ